మాజీ ఎమ్మెల్యే పరామర్శ

చొప్పదండి, మార్చి 8: మండలంలోని చిట్యాలపల్లి, భూపాలపట్నం గ్రామాలకు చెందిన కొండపర్తి అరుణ్ కుమార్, నాంపెల్లి అలేఖ్య మూడు రోజుల క్రితం కరీంనగర్‌లో ఆత్మహత్య చేసుకోగా, శని వారం వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శిం చారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయ కులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఇల్లందకుంట, మార్చి 8: మండలం లోని బుజూనూర్ గ్రామానికి చెందిన సరి గొమ్ముల లక్ష్మి ఇటీవల అనార్యోగంలో మృతి చెందగా, బాధిత కుటుంబానికి హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎంపీపీ పావనీ వెంకటేశ్ రూ.5వేల ఆర్థిక సాయం అంద జేశారు. ఇక్కడ పీఏసీఎస్ డైరెక్టర్ జగన్, మాజీ ఉపసర్పంచ్ మల్లయ్య, నాయకులు చేరాలు, నాగరాజు, హరీశ్, రాజ్‌కుమార్, తిరుపతి, రమేశ్ తదితరులు ఉన్నారు.

చెర్లభూత్కూర్ ఎల్లమ్మ ఆలయంలో చోరీ

కరీంనగర్ రూరల్, మార్చి 8: చెర్లభూ త్కూర్ గ్రామంలోని ఎల్లమ్మ ఆలయంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. శనివారం ఉదయం 7 గంటలకు ఆలయంలో అమ్మవారి దర్శనం కోసం వెళ్లిన గౌడ సంఘం అధ్య క్షుడు మూల లక్ష్మీరాజం, మాసగోని శ్రీని వాస్ చోరీ జరిగిన విషయాన్ని గుర్తించి కరీంనగర్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాదాపు ఆరు కేజీల ఇత్తడి రేణుకా దేవి విగ్రహం, రెండు గ్రాముల బంగారు పుస్తెలు, హుండీలోని రూ.20 వేల నగదు, 4 కేజీల ఇత్తడి రెండు నాగ పడగలు చోరీ అయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు విచారణ చేపట్టారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయడమేమనగా నా క్లయింట్ నక్క గట్టు సాగర్, తండ్రి: రాజయ్య క్రింద తెలిపిన షెడ్యూల్ ప్రాపర్టీ కొరకై గౌరవనీయులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ హుజురాబాద్ గారి కోర్టులో డిక్లరేషన్ ఆఫ్ టైటిల్ దావా నెంబర్: 208 ఆఫ్ 2024 నమోదు చేశారు. కావున న్యాయ విచారణ జరుగు సమయంలో క్రింది తెలిపిన షెడ్యూల్ ప్రాపర్టీని అమ్మడం గాని కొనడం గాని జరిగినచో అక్రమంగా భావించబడును మరియు వారిపై తగిన న్యాయపరమైన చర్యలు తీసుకోబడును.

షెడ్యూల్ ప్రాపర్టీ

కన్నపూర్ గ్రామం, శంకరపట్నం మండలం, కరీంనగర్ జిల్లాలోని సర్వే నెంబర్ 55/B, 63/C/B, 54/A/B విస్తీర్ణం: Ac. 1.39 గుంటలు.

Sd/- BOOSA SHIVA CHANDRA
RECHERLA ANIL
Advocates and Solicitors
Karimnagar. Cell: 9491995886.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★AVR ఇన్‌స్టెంట్ గులాబ్ జామున్ మిక్స్ మరియు సేమియా పాయసం మిక్స్ (2+1) డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు స్త్రీ & పు. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Ph: 9618154354.
NT-329867

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

తెలంగాణ మహిళా ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న మహిళా ఉపాధ్యాయులు

కరీంనగర్ ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో మహిళా విశిష్ట పురస్కారాలు పొందిన కళాకారులతో ఆర్డీవో మహేశ్వర్ తదితరులు

ఘనంగా మహిళా దినోత్సవం

కేకులు కోసి వేడుకలు • పలు రంగాల్లో విశిష్ట సేవలందించిన మహిళలకు సన్మానం

కమాన్‌చౌరస్తా, మార్చి 8: జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా, పలు సంఘాల ఆధ్వర్యంలో కేక్‌లు కట్ చేసి, మహిళా మణులను సన్మా నించారు. నగరంలోని విద్యాసంస్థల్లో ప్రత్యేక కార్యక్ర మాలు నిర్వహించారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వ ర్యంలో వావిలాలపల్లి కేంద్ర కార్యాలయంలో వేడుకలకు చైర్మన్ నరేందర్ రెడ్డి హాజరై మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలకు పలు పోటీలు నిర్వ హించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కరీం నగర్ ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో మహిళా విశిష్ట పురస్కా రాలను గొట్టె కనకవ్వ, గుత్తా నాగదుర్గ, శ్రీదేవి రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్ పాల్గొని పురస్కార గ్రహీతలను సత్కరించారు. ఇక్కడ కఫిసా అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర తదితరులు పాల్గొ న్నారు. అలాగే, కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వ ర్యంలో కలెక్టర్ పమేలా సత్పతికి మహిళా శక్తిమాన్ పుర స్కారాన్ని ప్రదానం చేశారు. ఇక్కడ సంస్థ ప్రతినిధులు కృపాదానం, మాడిశెట్టి గోపాల్, గోపాల్ రావు ఉన్నారు.

కలెక్టరేట్, మార్చి 8: నగరంలోని పలు మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఉమెన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోతిరాంపూర్‌లోని శ్రామిక మహిళా సంఘం, చాకలి అయిలమ్మ మహిళా సంక్షేమ సంఘం, ఏకలవ్య సంక్షేమ సంఘం, హనుమా న్‌నగర్‌లోని శ్రీమాత మహిళా సమాఖ్య, లక్ష్మీనగర్ రుద్ర మదేవి మహిళా సంఘం, హౌసింగ్ బోర్డులోని ఇందిరా మహిళా సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఆయా సంఘాల్లో వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో విశిష్ట సేవలందించిన మహిళలను ఆయా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆయా చోట్ల నిర్వహించిన కార్యక్రమాల్లో పట్టణ మహిళా సంఘాల సమాఖ్య అధ్యక్షురాలు బండి సుమ, పలువురు మాజీ మహిళా కార్పొరేటర్లు, ఆయా ప్రాంతాల నాయ కులు, మహిళలు పాల్గొన్నారు.

విద్యానగర్, మార్చి 8 : లయన్స్ క్లబ్ గోల్డెన్ శాతవా హన ఆధ్వర్యంలో కొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌లో మహిళా ఎస్సై స్వాతి, మహిళా కానిస్టేబుల్స్ దీపిక, జ్యోతి, విజయ, సౌజన్యను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మానువాడ శంకర్, క్లబ్ కార్యదర్శి కార్యదర్శి లయన్ ననువాల గిరిధర్‌రావు, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ చిలపూరి రాములు, థర్డ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ మమత వేణు, డైరెక్టర్స్ లయన్ బడి మురళి, లయన్ చంద్రారెడ్డి, ఏఎస్ఐ పోచయ్య, హెడ్ కానిస్టేబుల్ శ్రీశైలం, కానిస్టేబుల్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు. శాతవాహన యూనివర్సిటీ సర్కిల్‌లోని సావిత్రిబాయి పూలే విగ్రహా నికి సిద్ధార్థ వెల్ఫేర్ అధ్యక్షుడు నాగి అశోక్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే జిల్లా అధ్యక్షురాలు అస్తపురం తిరుమల, ఉపాధ్యక్షు రాలు ముల్కల కవిత, ప్రధాన కార్యదర్శి అన్ని జ్యోతి రెడ్డి, కోశాధికారి కె. స్వాతి, ప్రసన్న, ఎం మమత పాల్గొ న్నారు. కరీంనగర్‌లో ఐఎంఏ, మహిళా వైద్యుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలను కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మహిళా సాధికారత, సమానత్వంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దవాఖానలో ఆరోగ్య మహిళా పోటీలు పెట్టాలని సూచించారు. శస్త్ర చికిత్సల రేటును తగ్గించాలన్నారు. వేడుకల్లో భాగంగా ఐఎంఏ హాల్ నుంచి తెలంగాణచౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలంగాణచౌక్‌లో ఫ్లాష్ డ్యాన్స్‌తో వైద్యులు ప్రజలకు మహిళల ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్లు ఎనమల్ల నరేశ్, నవీన్‌కుమార్, సీనియర్ డాక్టర్లు, ఐఎంఏ స్టేట్ ప్రెసిడెంట్ (ఎలక్టెడ్) పి. కిషన్, విజయ్‌కుమార్, ఉమెన్ డాక్టర్స్ వింగ్ చైర్‌పర్సన్ మాధవి, కో చైర్‌పర్సన్ చైతన్యరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కవిత, శ్రీదేవి, ఝాన్సీ, హరిత, నవీన, గీత, శైష శైలజ, విద్య, తదితరులు పాల్గొన్నారు.

వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ కేంద్ర కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి, మహిళలు

తెలంగాణచౌక్, మార్చి 8: జిల్లాకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మహిళా దినోత్సవం సందర్భంగా ఆర్టీసీలో రెగ్యులర్‌గా ప్రయాణించే మహిళలతో పాటు ఉత్తమ సేవ లందించిన సూపర్‌వైజర్స్, కండక్టర్లను ఆర్ఎం రాజు శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తపల్లి, మార్చి 8: జిల్లాలోని మహిళా వ్యాయామ ఉపాధ్యాయులను జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బాబు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబే ద్కర్ స్టేడియంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంగాధర మండల ఎంఈవో ఏ ప్రభాకర్ రావు, జీసీడీవో జగిత్యాల అనుపమ హాజరై జ్యోతి ప్రజ్వ లన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో కరీంనగర్ డీవైఎ స్‌వో వీ శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి డీవైఎస్‌వో ఎ. సురేశ్, జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి బి. వేణుగోపాల్, క్రీడా సంఘాల ప్రధాన కార్యదర్శులు వై మహేందర్‌రావు, ఎ. శంకరయ్య, కడారి రవి, కృష్ణారెడ్డి, డి. వీరన్న మాజీ ఎస్జీఎఫ్ కార్యద ర్శులు ఆర్. నర్సయ్య, పి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు పురస్కారం ప్రదానం చేస్తున్న కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులు

కరీంనగర్ రూరల్, మార్చి 8: నగునూర్‌లోని తెలం గాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశా లలో సమాజంలో మహిళలు సాధించిన విజయాలు, ఎదుర్కొనే సమస్యలు అధిగమించడంపై విద్యార్థినులు ప్రదర్శించిన స్కిట్స్ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. మాలతి. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. సమత, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు. నగు నూర్‌లోని ఎస్సీఆర్ ఉన్నత పాఠశాలలో మహిళా శక్తి గొప్పతనాన్ని వివరిస్తూ విద్యార్థినీ విద్యార్థులు ఇచ్చిన సందేశం ఆహూతులను ఆలోచింపజేసింది. కార్యక్ర మంలో పాఠశాల చైర్మన్ డాక్టర్ ఎం విజయమోహన్ రెడ్డి, కరస్పాండెంట్ డాక్టర్ ఆర్ యాకయ్య, డైరెక్టర్లు డాక్టర్ పీఆర్ రాజేందర్, జి. ప్రశాంత్, కె. శ్యాంసుందర్, మేనే జింగ్ డైరెక్టర్ బి. ఉపేందర్, పాఠశాల ప్రధానోపాధ్యా యులు, కె చుక్కారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో మహిళా సాధికారతపై నిర్వహించిన డిబెట్ ఆసక్తికరంగా సాగింది. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి, కో ఆర్డినేటర్, జీవ శాస్త్ర విభాగాధిపతి మనోజ్‌కుమార్, అధ్యా పకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

గంగాధర, మార్చి 8: మధురానగర్ చౌరస్తాలో మహిళా దినోత్సవ వేడుకలకు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జాగిరపు రజిత– శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సంద ర్భంగా కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మహిళలు తోట సంధ్య, సముద్రల కవిత, అమడగోని భారతి, పుల్ల శ్వేత, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్ రూరల్, మార్చి 8: పచ్చునూర్ గ్రామంలో రొంటాల జమునా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిం చిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనా రాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా మహిళలను సన్మానించారు. పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బండి రాజేశ్వరి, ఎంపీడీవో వరలక్ష్మి, డాక్టర్ కవ్వంపల్లి అనురాధ, మాజీ ఎంపీపీ ముద్దసాని సులో చన, నాయకులు పాల్గొన్నారు.

శంకరపట్నం, మార్చి 8: మండల కేంద్రంలో దేవసేన మహిళా గ్రూప్ ఆధ్వర్యంలో మహిళలు, యువతులు కేకట్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఒకరికొకరు శుభా కాంక్షలు తెలుపుకొన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె స్వరూప, మహిళా నాయకురాళ్లు వెంకటలక్ష్మి, గుర్రం కళావతి, శ్రీదేవి, రాధ, మహేశ్వరి, శారద, స్వప్న, లక్ష్మి, వనిత, అఖిల, సుష్మ, స్వప్న, రమ్య, లలిత, మంగ, ఉమ, అనిత, కోమల, కన కమ్మ, శాంత పాల్గొన్నారు. అలాగే కేశవపట్నం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహిళా గ్రామసభ, పంచా యతీ కార్యదర్శి నర్సయ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గ్రామం లోని సీనియర్ మహిళలను శాలువాలతో సన్మానించారు. స్వీట్లు పంపిణీ చేశారు.

వీణవంక, మార్చి 8: మండల కేంద్రంలో వాసవీ క్లబ్ మండలాధ్యక్షుడు హరి, గ్రామాధ్యక్షుడు రామిడి శ్రీధర్, వనిత క్లబ్ గ్రామాధ్యక్షురాలు అయిత స్వాతి ఆధ్వర్యంలో గూడ లలిత, వనిత క్లబ్ ఆర్‌సీలను, గంగారం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఐకేపీ, అంగ న్‌వాడీ టీచర్లను మండల పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్, ఎంపీవో సురేందర్‌కుమార్, వాసవీ క్లబ్ సభ్యులు అల్లెంకి రవి, రమేశ్, సాంబమూర్తి, లక్ష్మయ్య, కృష్ణమూర్తి, శ్రీని వాస్ పాల్గొన్నారు.

చిగురుమామిడి, మార్చి 8: ఇందుర్తి గ్రామంలో శ్రామిక మహిళా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కన్వీనర్ మారేళ్ల శ్రీలత, వేముల రమ, మార్గ సత్తమ్మ, స్వరూప, సుగుణ, సౌమ్య, పావని, లావణ్య, స్ఫూర్తి, ప్రమీల, కనకవ్వ, తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ టౌన్, మార్చి 8: పట్టణంలోని కోర్టు ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు, మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ జడ్జి పీబీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. దేశంలో అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో మెజిస్ట్రేట్‌లు జీ స్వాతి, పద్మ సాయిశ్రీ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్కుల శ్రీనివాస్, ఏజీపీ గుర్రం శ్రీనివాస్, సీఐలు తిరుమల్ గౌడ్, వీ రవి, బార్ అసోసియేషన్ కార్యదర్శి మట్టెల తిరుపతి, లోక్ అదాలత్ సభ్యుడు వై అరుణ్ కుమార్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని కేసీ క్యాంపులో గల ఏసీపీ కార్యాలయంలో హుజూరాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని మహిళా పోలీసు లను ఏసీపీ శ్రీనివాస్ జీ ఘనంగా సన్మానించారు. అలాగే, పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో పట్టణ సీఐ తిరు మల్ గౌడ్ మహిళా పోలీసులను సన్మానించి, బహుమ తులు అందించారు. కార్యక్రమంలో జమ్మికుంట సీఐలు వరగంటి రవి, కిశోర్‌తోపాటు సబ్ డివిజన్ పరిధిలోని మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పట్ట ణంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్, తెంలగాణ బీసీ సిటిజన్ ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో హుజూరాబాద్ ఏఎస్ఐ కమల, హెచ్ఆర్సీ జిల్లా కమిటీ మెంబర్ పులుగు లతారెడ్డి, లీగల్ సెల్ అసిస్టెంట్ మెంబర్ బూర సరితను ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో టాప్రా జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, బీసీ నాయకులు, టాప్రా హుజూరాబాద్ అధ్యక్షుడు నరేం దర్, ట్రెజరరీ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్, మార్చి 8: మండలంలోని ఎల్ఎండీ కాలనీలో మాజీ జడ్పీటీసీ ఉల్లెంగుల పద్మా ఏకానందం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సంబురాలు జరుపుకొ న్నారు. మాజీ ఎంపీపీ కేతిరెడ్డి వనితాదేవేందర్‌రెడ్డితో కలిసి మండలంలోని మాజీ మహిళా ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరించారు. జ్ఞాపిక అందజేసి, చీర బహూకరించారు. కార్యక్రమంలో బూడిద ప్రేమలత, మాతంగి స్వరూప, పాశం తిలక్‌ప్రియ, త్రివేణి, వినోద, ఉమారాణి, విజయ, సుజాత, తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఎల్ఎండీ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వివేక్ ఆధ్వ ర్యంలో వేడుకలు నిర్వహించారు. తిమ్మాపూర్ సీఐ స్వామి ముఖ్య అతిథిగా హాజరై స్టేషన్‌లో ఉన్న మహిళా సిబ్బందిని సత్కరించారు.

నగరంలోని ఫిలిం భవన్‌లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వేస్టిజ్ మార్కెటింగ్ సిబ్బంది

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరుచుకోవాలి

గ్రాడ్యుయేషన్ డే లో పాల్గొన్న విద్యార్థులు

గంగాధర, మార్చి 8: మండల కేంద్రంలోని వివేకానంద పాఠశా లలో గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పర్రెం లక్ష్మీరెడ్డి, డైరెక్టర్ గుడి అనంతరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకొని భవి ష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పేరుపొందిన ఏపీజే అబ్దుల్ కలాం వంటి గొప్ప వారిని ఆదర్శంగా తీసుకొని సమ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రతిభావంతులైన విద్యార్థు లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వ హించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ నర్సింగరావు, ఉషారాణి, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విగ్రహాల ముసుగులు తొలగించకపోతే రిలే దీక్షలు

తిమ్మాపూర్, మార్చి 8: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన అంబేద్కర్, జగ్జీవన్‌రాం విగ్రహాలకు ఉన్న ముసుగులు తొలగించకపోతే ఈ నెల10 నుంచి రిలే నిరాహార దీక్షలు చేపడుతామని విగ్రహాల ఆవిష్కరణ జేఏసీ నాయకులు తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలోని తహసీల్దార్ విజయ్‌కుమార్, సీఐ స్వామి, ఎస్ఐ వివేక్‌కు ముందస్తు సమాచారం అందించారు. అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. రెండేళ్ల కింద ఏర్పాటు చేసిన విగ్రహాలకు ఇప్పటి వరకు ఆవిష్కరణ చేయనివ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు దుండ్ర రాజయ్య, మాతంగి శంకర్, సుగుర్తి జగదీశ్వరాచారి, వండుపుల సంపత్, పార్నంది జలపతి, అలువాల సంపత్, లక్ష్మణ్, పొన్నం అనిల్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా ప్రగతితోనే అభివృద్ధి సాధ్యం

• కలెక్టర్ పమేలా సత్పతి

కలెక్టరేట్, మార్చి 8 : మహిళలు ఉన్నత చదువులు చదివి, ఆర్థిక ప్రగతి సాధిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, సమాజం పురోగతి చెందుతుందని కలె క్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. అంత ర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్క రించుకుని శనివారం కలెక్టరేట్ ఆడిటోరి యంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఏరం గంలో మహిళలు విధులు నిర్వర్తిస్తున్నా తమ బాధ్యతలు మర్చిపోవద్దని, అవకా శాలు సద్వినియోగం చేసుకుంటూ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సీడబ్ల్యూసీ చైర్మన్ ధన లక్ష్మి మాట్లాడుతూ, పిల్లలకు సత్ప్రవర్తన నేర్పితే వారి భవిష్యత్తు బంగారు బాటలో సాగుతుందన్నారు. మంచి, చెడు చెబుతూ పిల్లల్లో విచక్షణ పెంచాల న్నారు. రాష్ట్ర చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి అనుమాండ్ల శోభారాణి మాట్లాడుతూ, ఎవరో వస్తారని.. ఏదో చేస్తారని ఎదురు చూడకుండా, మనకు మనమే కష్టించి ఉన్నత స్థితికి ఎదిగేందుకు స్వయంగా కృషిచేయాలన్నారు. బాలికల హక్కులు, మహిళల కోసం ప్రవేశపెట్టిన చట్టాలను ఈసందర్భంగా ఉటంకించారు. అనం తరం కలెక్టర్ కేకు కోసి తోటి ఉద్యోగు లకు శుభాకాంక్షలు తెలిపారు. ఉమెన్స్ డేను పురస్కరించుకుని పలు ప్రభుత్వ శాఖల మహిళా అధికారులు కలెక్టర్‌కు శాలువా కప్పి, మిఠాయిలు తినిపిం చారు. మహిళా ఉద్యోగులను కలెక్టర్ సన్మానించారు. అంతకుముందు స్త్రీనిధి రుణాల పంపిణీ, వసూళ్లలో ఉత్తమ పని తీరు కనబరిచిన జమ్మికుంట, హుజూ రాబాద్ పట్టణ సమాఖ్య అధ్యక్షురాళ్లకు సర్టిఫికేట్లు, జ్ఞాపికలు బహూకరించారు. కార్యక్రమానికి ముందు జవహర్ బాల భవన్ విద్యార్థులు, వివిధ పాఠశాలల చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి సబిత, వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి, జిల్లా అదనపు వైద్యాధికారి డా.సుజాత, మెప్మా పీడీ వేణుమాధవ్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ స్వరూ పారాణి, సీడీపీవోలు, ఇతర అధికా రులు పాల్గొన్నారు.

బీమా సొమ్ము అందజేత

సైదాపూర్, మార్చి 8: మండలకేంద్రం లోని సైదాపూర్ పురుషుల పొదుపు సంఘం సభ్యుడు మాట్ల సుధాకర్ ఇటీవల మృతిచెందగా, అతడి కుటుంబానికి పొదుపు సంఘం ఆధ్వర్యంలో బీమా సొమ్ము అందించారు. సుధాకర్ భార్య శోభకు రూ.70వేల నగదును పురుషుల పొదుపు సమితి అధ్యక్షుడు పైడిపల్లి రవీంద ర్‌గౌడ్ అందజేశారు. కార్యక్రమంలో సంఘం పర్యవేక్షకుడు వేముల కిశోర్, ఉపా ధ్యక్షుడు దొనికెన మారుతి, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా చదరంగ పోటీలు

కొత్తపల్లి, మార్చి 8: మహిళా దినోత్సవం సందర్భంగా బ్యాంక్ కాలనీలోని జీనియస్ చెస్ అకాడమీ మహిళలకు నిర్వహించిన చద రంగం పోటీలు ఉత్సాహంగా సాగాయి. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ కంకటి అనుప్ కుమార్, మహిళలు మాధవి, స్వప్న, సౌమ్య, స్వాతి, శ్వేత, సుజిత, కవిత, అకాడమీ బాధ్యులు సృజన్ కుమార్, తాటి పెల్లి సతీశ్ బాబు, కోచ్‌లు అరుణ్, ప్రభుచంద్ర, శ్రీనిజ, స్వాతి, సాహితి పాల్గొన్నారు.

10 నుంచి స్విమ్మింగ్ శిక్షణ

కొత్తపల్లి, మార్చి 8 : జిల్లా కేంద్రంలోని డా. బీఆర్ అంబేద్కర్ స్టేడియం ఆవరణలోని రెనోవేషన్ చేసిన స్విమ్మింగ్ పూల్‌లో ఈనెల 10 నుంచి స్విమ్మింగ్ శిక్షణలు ప్రారంభమవుతాయని జిల్లా యువజన, క్రీడాశాఖాధికారి వి. శ్రీనివాస్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం 6 నుంచి 9 గంటల వరకు తిరిగి సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు శిక్ష ణలు కొనసాగుతాయని తెలిపారు. ఫీజు, ఇతర వివరాల కోసం స్విమ్మింగ్ కోచ్ కె. చంద్రశేఖర్ సెల్ నంబర్ 9154897192లో సంప్రదించాలని కోరారు.

మహిళా అభివృద్ధే నిజమైన సమాజ అభివృద్ధి

కరీంనగర్ రూరల్, మార్చి 8: మహిళా అభివృద్ధే నిజమైన సమాజ అభివృద్ధి అని జిల్లా విద్యాశాఖ అధికారి సీహెచ్‌వీఎన్ జనార్ధన్‌రావు తెలిపారు. శనివారం కరీంనగర్ రూరల్ మండల ఎంఆర్‌సీ కేంద్రంలో మండల విద్యాధికారి కె,